ప్రియమైన పిల్లలూ! అనే జోలపాట వింటూ నిద్రపోండి. అప్పుడు చూడండి, ఎంత అలౌకిక అనుభవం అవుతుందో! ఇలా అమృతవేళ నుండి రాత్రి వరకు భగవంతుడు చేయిస్తున్నారు, నడిపించేవారు నడిపిస్తున్నారు, చేయించేవారు చేయిస్తున్నారు - సదా ఇదే భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకోండి. ప్రత్యక్షం చేయండి. హద్దులోని మత్తు కూడా త్రాగనంత వరకు ఎక్కదు, కేవలం సీసాలో ఉంచుకుంటే వచ్చేస్తుందా? అదేవిధంగా ఇవన్నీ బుద్ధిలో ఉన్నాయి కానీ వాటిని ఉపయోగించండి. త్రాగటం లేదా ప్రత్యక్షం చేయటం అంటే స్మృతిలోకి తీసుకురావటమే. దీనినే స్మృతిస్వరూపంగా అవ్వండి అని అంటారు. ఎంత భాగ్యవంతులు! రోజూ మీ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుని సమర్ధంగా అవ్వండి మరియు ఎగురుతూ వెళ్ళండి. ఏమి చేయాలో అర్ధమైందా? డబల్‌విదేశీయులు (మధ్యపానం) హద్దులోని నషా యొక్క అనుభవీలు. ఇప్పుడు ఈ బేహద్ నషాను స్మృతిలో ఉంచుకోండి. అప్పుడు సదా భాగ్యం యొక్క రేఖ మస్తకంపై సదా మెరుస్తూ స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు కొందరికి గుప్తంగా కనిపిస్తుంది, కొందరిది ప్రత్యక్షంగా కనిపిస్తుంది. కానీ సదా భాగ్యం యొక్క స్మృతిలో ఉంటే రేఖ మస్తకంపై మెరుస్తూ కనిపిస్తుంది మరియు ఇతరులకు కూడా అనుభవం చేయిస్తూ ఉంటారు. మంచిది.

సదా భగవంతుడు మరియు భాగ్యం యొక్క స్మృతిస్వరూప సమర్ధ ఆత్మలకు, సదా ప్రతి కర్మలో చేసేవారిగా అయ్యి కర్మ చేసే శ్రేష్టాత్మలకు, సదా అమృతవేళ బాబాతో పాటు ఉన్నతస్థానం మరియు ఉన్నతస్థితిలో స్థితులయ్యే భాగ్యవంత పిల్లలకు, సదా స్వయం యొక్క మస్తకం ద్వారా శ్రేష్టభాగ్యరేఖను ఇతరులకు అనుభవం చేయించే విశేష బ్రాహ్మణులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మూడు రకాలైన స్నేహం మరియు మనస్పూర్వక స్నేహి పిల్లల యొక్క విశేషతలు...... 12-3-88

సర్వ సంబంధాల యొక్క అనుభవం చేయించే దివ్యబుద్ధి, బేహద్ బుద్ధి యొక్క దాత బాప్‌దాదా తన యొక్క మనస్పూర్వక స్నేహి పిల్లలతో అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క స్నేహి, సహయోగి మరియు శక్తిశాలి - ఈ మూడు విశేషతలతో సంపన్న పిల్లలను చూస్తున్నారు. ఈ మూడు విశేషతలు ఎవరిలో అయితే సమానంగా ఉంటాయో వారే విశేషాత్మలలో నెంబరువన్ ఆత్మ స్నేహిగా ఉండాలి మరియు సదా ప్రతి కార్యంలో సహయోగిగా కూడా ఉండాలి మరియు వెనువెంట శక్తిశాలిగా కూడా ఉండాలి. అందరూ స్నేహులే కానీ స్నేహంలో 1. మనస్పూర్వక స్నేహం. 2. సమయ ప్రమాణంగా అవసరార్ధం స్నేహం మరియు 3. కష్ట సమయంలో స్నేహం. ఎవరైతే మనస్పూర్వక స్నేహిగా ఉంటారో వారి విశేషత ఏమిటంటే సర్వ సంబంధాలను మరియు సర్వ ప్రాప్తులను సదా సహజంగా, స్వతహాగా అనుభవం చేసుకుంటారు. ఒక్క సంబంధం యొక్క అనుభూతిలో కూడా లోటు ఉండదు. ఎటువంటి సమయమో అటువంటి సంబంధం యొక్క స్నేహాన్ని రకరకాలుగా అనుభవం చేసుకుంటారు. సమయం

Created by Universal Document Converter

గురించి తెలుసుకుంటారు మరియు సమయానుసారంగా జోడించవలసిన సంబంధం కూడా తెలిసినవారిగా ఉంటారు.

బాబా శిక్షకుని రూపంలో శ్రేష్ఠ చదువుని చదివిస్తున్న సమయంలో శిక్షకుని సంబంధం యొక్క అనుభవం చేసుకోకుండా సఖుని రూపం యొక్క అనుభూతిలో కలుసుకుంటూనో లేదా ఆత్మిక సంభాషణ చేయటంలో నిమగ్నం అయిపోతే చదువుపై ధ్యాస ఉండదు కదా! చదువు సమయంలో నేను ధ్వనికి అతీతమైన స్థితిని అనుభవం చేసుకుంటున్నాను అని ఎవరైనా అంటే అది సరైనదా? ఎందుకంటే బాబా శిక్షకుని రూపంలో చదువు ద్వారా శ్రేష్ఠ పదవిని ప్రాప్తింప చేయడానికి వస్తే ఆ సమయంలో టీచర్ ఎదురుగా ఈశ్వరీయ విద్యార్థిగా ఉండటమే యదార్థం. సమయానుసారంగా సంబంధాన్ని గ్రహించటం మరియు ఆ సంబంధం అనుసారంగా స్నేహం యొక్క ప్రాప్తిని అనుభవం చేసుకోవటం అని దీనినే అంటారు. ఎలా కావాలంటే అలా, ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో అటువంటి స్వరూపాన్ని లేదా స్థితిని అనుభవం చేసుకునే వ్యాయామాన్ని బుద్ధి ద్వారా చేయండి.

శారీరకంగా బరువుగా ఉన్నవారు తమ శరీరాన్ని ఎలా కావాలంటే అలా సహజంగా మలుచుకోలేరు కదా! అదేవిధంగా బుద్ధి భారంగా ఉంటే అంటే ఏదొక రకమైన వ్యర్థ బరువు లేదా వ్యర్థ చెత్త బుద్ధి నిండి ఉంటే లేదా ఏదైనా అశుద్ధత ఉంటే అటువంటి బుద్ధి గల వారు ఏ సమయంలో ఎలా కావాలంటే అలా తమ బుద్ధిని మలుచుకోలేరు. అందువలన చాలా స్వచ్ఛమైన, లోతైన అనగా అతి సూక్ష్మమైన బుద్ధి, దివ్యబుద్ధి, బేహద్ బుద్ధి, విశాల బుద్ధి కావాలి. ఇటువంటి బుద్ధి గల వారే సర్వ సంబంధాల యొక్క అనుభవం ఏ సమయంలో ఏ సంబంధం యొక్క అనుభవం కావాలంటే ఆవిధమైన స్వరూపాన్ని అనుభవం చేసుకోగలరు. అందరూ స్నేహిలే కానీ సమయానుసారం సర్వ సంబంధాల స్నేహాన్ని అనుభవం చేసుకునేవారు సదా ఇదే అనుభవంలో నిమగ్నం అయ్యి ఉంటారు. ప్రతి సంబంధం యొక్క భిన్న భిన్న ప్రాప్తులలో ఎంతగా లవలీనం లేదా నిమగ్నమై ఉంటారంటే ఏ రకమైన విఘ్నం వారిని తనవైపుకి వంచుకోలేదు. అందువలన వారు స్వతహాగానే సహజ యోగి స్థితిని అనుభవం చేసుకుంటారు. ఇటువంటి వారినే మొదటి నెంబర్‌క యదార్థ స్నేహి ఆత్మ అని అంటారు. ఈ స్నేహం కారణంగా ఇటువంటి ఆత్మకి సమయానుసారం బాబా ద్వారా ప్రతి కార్యంలో స్వతహాగానే సహయోగం ప్రాప్తిస్తూ ఉంటుంది. దీని కారణంగా స్నేహం అఖండితంగా, అచంచలంగా, స్థిరంగా, అవినాశిగా అనుభవం అవుతుంది. అర్థమైందా? నెంబర్‌వన్ స్నేహి యొక్క విశేషత ఇది. రెండవ లేదా మూడవవారి గురించి వర్ణించవలసిన అవసరం లేదు ఎందుకంటే అవన్నీ మీకు బాగా తెలుసు. బాప్‌దాదా ఇటువంటి స్నేహి పిల్లలను చూస్తున్నారు. ఆది నుండి ఇప్పటి వరకు స్నేహం ఏకీరసంగా ఉందా లేక సమయానుసారం, సమస్యానుసారం, బ్రాహ్మణాత్మల యొక్క సంపర్కానుసారం మారుతూ ఉందా? దీని ద్వారా కూడా తేడా వస్తుంది కదా?

ఈరోజు స్నేహం గురించి చెప్పాను తర్వాత సహయోగం మరియు శక్తిశాలి మూడు విశేషతలు గల ఆత్మ యొక్క గొప్పతనం చెప్తాను. మూడూ అవసరం. మీరందరు ఇటువంటి స్నేహి ఆత్మలే కదా? అభ్యాసం ఉంది కదా? ఎప్పుడు, ఎక్కడ బుద్ధిని స్థితిని చేయాలనుకుంటే ఆవిధంగా చేయగలుగుతున్నారు కదా? నియంత్రణా శక్తి ఉంది కదా? పరిపాలనా శక్తి ఎప్పుడు

Created by Universal Document Converter

వస్తుంది అంటే ముందు నియంత్రణాశక్తి ఉన్నప్పుడు. ఎవరైతే స్వయాన్నే నియంత్రించుకోలేరో వారు రాజ్యాన్ని ఏమి నియంత్రిస్తారు? అందువలన స్వయాన్ని నియంత్రణతో నడిపించుకునే అభ్యాసం ఇప్పటి నుండి కావాలి, అప్పుడే రాజ్యాధికారిగా అవుతారు. అర్థమైందా? ఈరోజు కలుసుకునేవారి కోటాను పూర్తి చేయాలి. చూడండి! సంగమయుగంలో సంఖ్యను ఎంతగా బంధించాలి అనుకున్నా కానీ బంధించగలుగుతున్నారా? చెప్పిన సంఖ్యకంటే ఎక్కువమందే వస్తున్నారు కదా! అందువలన సమయాన్ని, సంఖ్యను మరియు ఆధారంగా తీసుకున్న శరీరాన్ని చూసి ఆ విధితో నడవాల్సి ఉంటుంది. వతనంలో అయితే ఇవన్నీ చూడనవసరం లేదు ఎందుకంటే సూక్ష్మ శరీరం యొక్క వేగం స్థూల శరీరం యొక్క వేగం కంటే ఎక్కువ. ఒకవైపు సాకార శరీరధారి, రెండవవైపు ఫరిస్తా స్వరూపం రెండింటి కదలికలో ఎంత తేడా ఉంటుంది! ఫరిస్తా ఎంత సమయంలో చేరుకోగలదు మరియు సాకార శరీరధారి ఎంత సమయంలో చేరుకోగలరు? చాలా తేడా ఉంటుంది. బ్రహ్మాబాబా కూడా సూక్ష్మ శరీరధారియై ఎంత తీవ్రవేగంతో నలువైపుల సేవ చేస్తున్నారు! అదే బ్రహ్మ సాకార శరీరధారిగా ఉన్నప్పుడు ఎంత వేగం మరియు సూక్ష్మ శరీరధారి అయిన తర్వాత ఎంత తీవ్రవేగంతో ముందుకి వెళ్తున్నారు మరియు తీసుకువెళ్తున్నారు, దీనిని అనుభవం చేసుకుంటున్నారు కదా!

సూక్ష్మ శరీరం యొక్క వేగం ఈ ప్రపంచంలోని తీవ్ర వేగవంత సాధనాల యొక్క వేగం కంటే ఎక్కువ. అదే సమయంలో ఒక్క సెకనులో అనేకులకు అనుభవం చేయించగలదు. అందువలనే అందరూ అంటారు – నేను ఈ సమయంలో బాబాని చూశాను, బాబాని కలుసుకున్నాను. నేను ఆత్మిక సంభాషణ చేశాను, నేను కలుసుకున్నాను, నాకు సహాయం లభించింది అని ప్రతి ఒక్కరు చెప్తారు. అంటే ఫరిస్తా జీవితం అంటే బంధన్ముక్త జీవితం. సేవ యొక్క బంధన అయితే ఉంటుంది కానీ వేగం ఎంత తీవ్రం అంటే ఎంత చేసినా కానీ అంతా చేస్తూ కూడా తీరికగా ఉంటారు. ఎంత ప్రియమో అంత అతీతం. అందరి ద్వారా చేయిస్తారు, అలా చేయిస్తూ కూడా అశరీరి, ఫరిస్తా అయిన కారణంగా సదా స్వతంత్ర స్థితి అనుభవం ఉంటుంది – ఫరిస్తా స్థితిలో ఏ కర్మ చేసినా కానీ బందన్ముక్తంగా అనగా తేలికతనం అనుభవం చేసుకుంటారు కదా! స్థితియే ఈ విధంగా ఉంటూ నిజంగా ఫరిస్తా, లోకం మరియు శరీరం కూడా అదే అయినప్పుడు అనుభవం ఎలా ఉంటుందో తెలుసుకోగలరు కదా! మంచిది.

**నలువైపుల ఉన్న మనస్పూర్వక స్నేహి పిల్లలకు, సదా దివ్య, విశాల, బేహద్ బుద్ధి గల వారికి, సదా బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తా స్థితిని అనుభవం చేసుకుని తీవ్రవేగంతో సేవలో, స్వ ఉన్నతిలో సఫలతలను పొందేవారికి, సదా సహయోగియై బాబా సహయోగం యొక్క అధికారాన్ని అనుభవం చేసుకునేవారికి, ఇటువంటి విశేషాత్మలకు, సమానంగా అయ్యే మహాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter